# మాకు న్యాయం చేయండి

**ప్రభుత్వాన్ని వేడుకుంటున్న ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు..**



**(రంగారెడ్డి):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పసుమాముల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 407, 408%఑%412 లోసుమారు 190 మంది ప్లాట్ ఓనర్స్ ధర్నాకు దిగారు.

మేము 1980లో ప్లాట్లు కొనుగోలు చేశామని ఇప్పుడు కొంతమంది భూముల రేట్లు రెక్కలు రావడంతో బై నెంబర్లు వేసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు రూపాయి రూపాయి పోగేసి కొన్న ప్లాట్లు ఎవరో కబ్జా చేయడానికిప్రయత్నిస్తున్నారని మా పిల్లల భవిష్యత్తు కోసం కొన్న ప్లాట్లు చేజారి పోతే అన్న భయంతో భయభ్రాంతులకు గురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తు కన్నీరు మున్నీరు అవుతున్నారు ప్రభుత్వం మాకు న్యాయం చేసి మా ప్లాట్లు మాకు ఇప్పించాలని ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారుప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు సత్యనారాయణ,జయమ్మ,మురళీధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సాగర్,శ్రీనివాస్, మనీయమ్మ,ధనలక్ష్మి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి,రవీందర్ రెడ్డి ప్లాట్ ఓనార్స్ పాల్గొన్నారు.

## అత్యవసర వైద్యం కోసం 2లక్షల ఎల్ఓసి అందచేత..

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో లబ్దిదారులకు అందజేత..**

**ప్రజావినికిడి,(కేశంపేట):**




మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఇటమోని లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా,వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా,వారి సిఫారసు ద్వారా ఆమెక మెరుగైన చికిత్స కోసం నిమ్మిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన రూ.200,000/-విలువ గల ఎల్ఓసి(ఎల్ వో సి)ని వారికి ఎమ్మెల్సి కార్యాలయం షాద్ నగర్ లో అందచేశారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,యువ నాయకులు అమరేందర్ రెడ్డి,దినేష్ సాగర్,మల్లేష్,నరేందర్,మల్లేష్ యాదవ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం

**షాద్ నగర్ పట్టణంలో పెద్ద ఎత్తున బిఏఎం డిగ్రీ కాలేజ్,విజ్ఞాన్,విజేత,విశ్వభాతి జూనియర్ కళాశాలలో 2200మంది విద్యార్థులతో రక్షాబంధన్ కార్యక్రమం**

**నీకు నేను రక్ష నీవు నాకు రక్ష మనందరము ఈ దేశానికి మన సంస్కృతికి రక్ష ఏబీవీపీ..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి షాద్నగర్ శాఖ ఆధ్వర్యంలో పలు స్థానిక కళాశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ షాద్ నగర్ నగర కార్యదర్శి పాత్లావత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులలో సోదర సోదరీమణి భావం,కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం కోసం, సమాజం పట్ల మనమంతా ఒకటే కుటుంబం అనే భావం పెంపొందించడానికి మన సాంస్కృతి తెలియజేయడానికై విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్, సాయికుమార్,మనోజ్, జస్వంత్,కోమల్,అభి,రామ్ చరణ్,రమేష్,వినయ్,పవన్,అక్షయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.




## 10 తేదీన అస్మిత వుమెన్ తైక్వాండో లీగ్ పోటీలు

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ సెక్రెటరీ మీర్ వహజ్ ఖాన్ మాట్లాడుతూ ఈ నెల 10 తేదీన అస్మిత వుమెన్ తైక్వాండో లీగ్ 2025, హైద్రాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని దీనికి తైక్వాండో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందులో క్రీడాకారులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని,వ్యక్తిగత దరఖాస్తును సంబంధిత నిర్వహకులకు ఈ నెల 8వ తేదీలోపు అందచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు మాస్టర్ గుర్రం కృష్ణ,కోశాధికారి మారుతి,విజయ్ కుమార్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండల అధ్యక్షులు దయాకర చారి ఉపాధ్యక్షులు మీరంపల్లి బాల్ రాజ్ ఆధ్వర్యంలో**

# తిరుమలాపూర్ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్**



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** జిల్లాలోని షాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక నూతన కమిటీ అధ్యక్షులుగా కడుమూరు విట్టలయ్య,ఉపాధ్యక్షులుగా కనుమూరి అశోక్ ప్రధాన కార్యదర్శిగా కావలి రాములు,కోశాధికారిగా కావలి సత్తయ్య..ల ఎన్నిక యువజన కమిటీ అధ్యక్షులుగా కావలి సందీప్,ప్రధాన కార్యదర్శిగా కడుమూరి ఆనంద్,ఉపాధ్యక్షులుగా మహేందర్,కార్యదర్శిగా బుగ్గ రాములు,కోశాధికారిగా ఉండాల మల్లేష్ ల ఎన్నికకు ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొని కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆర్ కృష్ణన్న గత 45 సంవత్సరాలుగా బీసీల హక్కుల సామాజిక న్యాయం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు అభివృద్ధి సాధించే విధంగా అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు మండల స్థాయిలో పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలు ఉన్నావంటే అది ఆర్ కృష్ణ అన్న కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు.అదే బాటలో బర్క కృష్ణన్న గ్రామ, మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి నుంచి బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేసి బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని అన్నారు అందుకే మహిళా కమిటీలను సైతం ప్రోత్సహిస్తూ మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు బీసీలకు 42% రిజర్వేషన్ ఆర్డినెన్స్ అమలు తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వాలన్నారు లేనిపక్షంలో బీసీ సేన నిరసన కార్యక్రమాలు చేపడుతుందని ఈ కార్యక్రమాలు మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయిలో చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు అదేవిధంగా ప్రభుత్వాలు చట్టసభల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించే విధంగా ఆర్డినెన్స్ లో మార్పులు చేయాలన్నారు అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు చట్టాలు రూపుదిద్దుకునే చట్టసభల్లో బీసీలు ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు అనంతరం నూతన కమిటీ లను ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో షాబాద్ మండల యువజన విభాగ అధ్యక్షులు అజయ్ కుమార్,విట్టల్ బీసీ సేన కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకై ఢిల్లీలో రెండవరోజు సామూహిక నిరసన

**బీసీ రిజర్వేషన్ కై ఢిల్లీ గడ్డపై మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**

**బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు.. ప్రతాప్ రెడ్డి**

**మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అన్నారు.గురువారం రోజు ఢిల్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకై రెండవరోజు సామూహిక నిరసనలో భాగంగా ఢిల్లీ గడ్డపై తెలంగాణ భవన్ నుంచి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ రెండవ రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప రెడ్డి మాట్లాడుతూ,బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీపడదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ పోరాటం అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం బీసీలకు న్యాయమైన 42 శాతం కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తుందని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు,బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, బీసీల హక్కులు రావాల్సిందే అని పేర్కొన్నారు,బీసీ రిజర్వేషన్ల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాలు పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారని ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం బిజెపి మెడలు వంచైనా సరే తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఓబెదుల్లా కొత్వాల్, నాగర్ కర్నూల్ మాజీ జెడ్పిటిసి కొండా మణిమానాగేష్,ఎన్ చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐటిఐ:ఇండియన్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్

# ప్రపంచస్థాయి నైపుణ్యంతో ఉజ్వాల భవిష్యత్ మీ సొంతం..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):ఆగస్టు 7,**
హైదరాబాద్ కార్మిక శాఖ వారు 10వ తరగతి పాసైనవారికి ఉద్యోగ అవకాశాల కోసం సమావేశం ఏర్పాటు చేశారు.

మీరు ఇక్కడ శిక్షణ పొందితే ప్రపంచంలో ఏ మూలనైనా ఉద్యోగం చేయగల నైపుణ్యాలను సొంతం చేసుకోండి.

మీలో ఉద్యోగం చేయాలన్న ఆసక్తి ఆర్థికంగా అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్న కలలు కంటున్నారా మీతో పాటు నలుగురికి ఉపాధి కల్పించాలి అనుకుంటున్నారా అందుకు లక్షల ఖర్చు పెట్టిన అవసరం లేదు. నైపుణ్యం కోసం విదేశాలకు వెళ్ళవలసిన అవసరం లేదు మరేలా అనుకుంటున్నారా ఇదిగో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లను మీకోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది.ఐటిఐ లో చేరండి మీ కలలను సహకారం చేసుకోండి.

ప్రాక్టికల్ శిక్షణ. అత్యాధునిక మిషనరీతో ప్రత్యేక అనుభవం.

ఉద్యోగ భరోసా.. 100% ఉద్యోగ అవకాశాలు ప్లేస్ మెంట్ ల లో సహాయం.మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేయండి. తెలంగాణ ప్రభుత్వం పదవ తరగతి పాసై ఉంటే చాలు వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఏర్పాటు చేస్తున్న కార్మిక శాఖ వారి భరోసాతో ఇండియన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగం ఇప్పించే వరకు కార్మిక శాఖ వారు అండగా ఉంటారని తెలపడం జరిగింది.ఈ ట్రైనింగ్ కు అవసరమైన పత్రాలు.1.పదవ తరగతి మెమో 2.ఆధార్ కార్డు. 3ఎస్.ఎస్ఎస్సి4. బోనఫైడ్. 5.కులధ్రువీకరణ పత్రం. ఈ పత్రాలు తీసుకొని ఈనెల ఆగస్టు 28వ తారీకు లోపల దరఖాస్తులు చేసుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో. జాయింట్ కమిషనర్ లేబర్ ఆఫ్ హైదరాబాద్ సునీత.. డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫ్ హైదరాబాద్..2. జాహసన్..అసిస్టెంట్ కమిషనర్ లేబర్..4. ప్రభావతి..అసిస్టెంట్ కమిషనర్..3.. ప్రభాకర్..సర్కిల్స్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ లేబర్ యూనియన్ లీడర్స్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



